
APTEL/25/A2326

# ప్రజలకి చేరువ

సామాన్యుడి ఆయుధం




సంపుటి : 1 సంచిక : 59 | 02-11-2025 | ఎడిటర్: కుమార్ | పేజీలు : 4 | వెల 4 /-

Ongole | Srikakulam | Vizianagarm | Visakhapatnam | Rajahmundry | Kakinada | Elugu | Vijayawada | Guntur | Kurnool | Kadapa | Chittore | Warangal | Srikakulam | Hyderabad | Mehabubanagar

## భారత్‌లో మాకు ఆల్ టైమ్ రికార్డ్ రెవెన్యూ

భారత్‌లో ఆల్‌టైమ్ రికార్డు ఆదాయం నమోదు చేసిన యాపిల్

సెప్టెంబర్ త్రైమాసికంలో 102.5 బిలియన్ డాలర్ల రికార్డు రెవెన్యూ



టెక్ దిగ్గజం యాపిల్, సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో అద్భుతమైన ఆర్థిక ఫలితాలను నమోదు చేసింది. మిగతా 2లో

## టాంజానియాలో వివాదాస్పదంగా ఎన్నికలు

టాంజానియాలోని అరుషాలో విధ్వంసం దృశ్యం

జనం నిరసనలు.. వీధుల్లోకి మిలటరీ




నైరోబీ(కెన్యా): టాంజానియాలో ఎన్నికలు తీవ్ర ఉద్రిక్త పరిస్థితులకు దారి తీశాయి. గురువారం రెండో రోజు కూడా నిరసనలు కొనసాగాయి. వివిధ ఘటనల్లో ఇద్దరు చనిపోయినట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ తెలిపింది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన 1961 నుంచి అధికారంలో మిగతా 2లో

## చైనాపై 10 శాతం టారిఫ్ తగ్గింపు : ట్రంప్

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు.

దక్షిణ కొరియాలోని బూసాన్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం, చైనాపై సుంకాలను 10 శాతం తగ్గిస్తున్నట్లు ప్రకటించారు.



బుసాన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనాతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నారు.దక్షిణ కొరియాలోని బూసాన్‌లో చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో భేటీ అనంతరం, మిగతా 2లో

## క్యాన్సర్‌పై వారికి అవగాహన ఉండాల్సిందే




- ఇన్నర్ వీల్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తూ నిర్వహించిన ర్యాలీలో ఎమ్మెల్యే బోండా ఉమా మహేశ్వర్ రావు పాల్గొన్నారు.
- ప్రపంచం మొత్తం క్యాన్సర్‌ని జయించటం కోసం పోరాడుతోందన్నారు. క్యాన్సర్‌ని జయించాలంటే, మొట్టమొదటి పరిస్థితుల్లోనే దాన్ని డయాగ్నైస్ చేస్తే చాలా వరకు క్యూరైపోయే పరిస్థితి ఉంటుందని చెప్పారు.
- లేటెస్ట్ టెక్నాలజీ, లేటెస్ట్ ట్రీట్‌మెంట్‌తో అనేక క్యాన్సర్లకి మందులు, వ్యాక్సిన్ కూడా వచ్చాయని.. దీన్ని సామాన్య ప్రజలు అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

### ట్రోల్ చేసేవారిని పట్టించుకోను.. ప్రజల

# ప్రాణాలే నాకు ముఖ్యం

కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కూటమి నాయకులు, అధికారులు

సోషల్ మీడియాలో తమ పార్టీని ఎంత ట్రోల్ చేసినా పట్టించుకోబోమని ఏపీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు.

మొంథా తుఫాను అలెర్ట్ వచ్చిన వెంటనే మా ప్రభుత్వం చేపట్టిన సహాయకచర్యలను హేళన చేస్తున్నారని..ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో ఉంటూ ప్రతీ అంశాన్నీ ట్రోల్ చేసిన వారూ ఉన్నారని కాని వాటిని మేము పట్టించుకోమని అన్నారు.

ప్రజల ప్రాణాల రక్షణ మాకు ముఖ్యమని, ప్రతీ మూగజీవినీ కాపాడటమే తమ లక్ష్యం అని తెలిపారు.

అంతా కలిసి అవిశ్రాంతంగా పనిచేశామని.. ధన, జన నష్టం లేకుండా చూడగలిగాం అన్నారు.

కృష్ణా జిల్లా, నాగాయలంక మండలం ఎలచెట్లదిబ్బలో చిక్కుకుపోయిన గొర్రెల కాపరులను అధికార యంత్రాంగం సురక్షితంగా ఒడ్డుకు చేర్చిందని పేర్కొన్న నారా లోకేష్.

నలుగురి ప్రాణాలు కాపాడిన బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

మంగళగిరి నియోజకవర్గ పరిధిలోని తాడేపల్లి మండలం కుంచనపల్లిలో శ్రీ గంగా, శ్రీ అన్నపూర్ణా దేవి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వరస్వామి వారి ఆలయ పున: నిర్మాణ పనులు భక్తి శ్రద్ధల నడుమ ప్రారంభమయ్యాయి.

- ఆలయ శంకుస్థాపనకు హాజరైన మంత్రి నారా లోకేష్
- ముఖ్య అతిథిగా హాజరైన ఐటీ, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్
- వేదమంత్రాల నడుమ భూమిపూజ చేసి ప్రత్యేక పూజలు చేసిన మంత్రి
- ఆలయ పునఃనిర్మాణ శిలాఫలకాన్ని ఆవిష్కరించిన నారా లోకేశ్
- మంత్రికి బాణసంచాతో ఘనంగా స్వాగతం పలికిన గ్రామస్తులు



పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి నారా లోకేష్ ఆలయ పున: నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. దేవతామూర్తులను దర్శించుకొని కానుకలను సమర్పించారు. వేద పండితుల ఆశీర్వచనాలను పొందారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.దేవాలయాల జీర్ణోద్ధరణ, పునర్నిర్మాణం వల్ల పుణ్యం లభిస్తుందని. ప్రజల్లో భక్తి భావం, ఆధ్యాత్మిక చింతన పెరుగుతుందని పండితులు చెబుతున్నారు.

సోషల్ మీడియాలో తమ పార్టీని ఎంత ట్రోల్ చేసినా పట్టించుకోబోమని ఏపీ మంత్రి నారా లోకేష్ స్పష్టం చేసారు. మొంథా తుఫాను అలెర్ట్ వచ్చిన వెంటనే మా ప్రభుత్వం చేపట్టిన సహాయకచర్యలను హేళన చేస్తున్నారని.. ఇతర రాష్ట్రాల్లో, మిగతా 2లో

## సీబీఐని పావుగా వాడుకోవాలని చూస్తున్నారు



- మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి వేసిన పిటిషన్‌పై శుక్రవారం సీబీఐ కోర్టులో విచారణ జరిగింది.
- కోర్టు ఆదేశాల మేరకు ఈ కేసులో నిందితులు కౌంటర్లు దాఖలు చేశారు.
- వివేకా కుమార్తె సునీతారెడ్డి చేసిన వినతిని తిరస్కరించాలని కోరుతూ కోర్టులో నిందితులు కౌంటర్ వేశారు.

మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి వేసిన పిటిషన్‌పై శుక్రవారం సీబీఐ కోర్టులో విచారణ జరిగింది. కోర్టు ఆదేశాల మేరకు మిగతా 2లో

### 'నారా వారి సారా' బయటపెట్టినందుకే కక్ష..

# ఏ టెస్టుకైనా సిద్ధం

**ఏం చేసినా ఇలానే ఉంటా: జోగి రమేశ్ సంచలన వ్యాఖ్యలు**

సీఎం చంద్రబాబు, లోకేశ్ పై జోగి రమేశ్ ఫైర్


నారా వారి సారా వ్యవహారం బయటపెట్టినందుకే కక్ష సాధింపు అని మండిపాటు

తనను బద్నాం చేసి వైసీపీని దెబ్బతీయాలని కుట్ర చేస్తున్నారని ఆరోపణ



కూటమి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పెట్టినా తాను మాత్రం ప్రశ్నిస్తూనే ఉంటానని మాజీ మంత్రి జోగి రమేశ్ అన్నారు. ఇబ్రహీంపట్నం, ములకలచెరువు మిగతా 2లో

## ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తా...



మంత్రిగా మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణం.. శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్, సీఎం

కిషన్ రెడ్డి తనపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్న అజారుద్దీన్

తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదని వ్యాఖ్య

కిషన్ రెడ్డికి అవగాహన లేకుండా తనపై విమర్శలు చేస్తున్నారన్న అజారుద్దీన్

కాంగ్రెస్ సీనియర్ నేత, భారత జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ మిగతా 2లో

### బాధితులు ఇళ్లకు వెళ్లడానికి

# ముందే సాయం చేస్తాం

**తుపాను వల్ల నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటాం**

యుద్ధ ప్రాతిపదికన పంటనష్టం అంచనా, పరిహారం చెల్లింపులు చేస్తామని చెప్పారు

సీఎం చంద్రబాబు నేతృత్వంలో, ప్రభుత్వ ముందస్తు సన్నద్ధత మూలంగా నష్టం తీవ్రత తగ్గిందని అన్నారు.

లక్ష 16 వేల మందిని పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు.



మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పర్యటించారు. అవనిగడ్డ నియోజకవర్గం, కోడూరు మండలంలో క్షేత్రస్థాయిలో మిగతా 2లో

## సర్దార్ స్ఫూర్తితోనే మోడీ ముందడుగు



- ఏడాది పాటుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ ఉత్సవాలు జరుపుతామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
- పటేల్ రాజకీయ నేత కాదు రైతాంగ ఉద్యమ నేత అని చెప్పుకొచ్చారు.
- సర్దార్ పటేల్ అంటే కాంగ్రెస్ పార్టీకి నొప్పి అని.. పీవీ నరసింహారావు అంటే కాంగ్రెస్‌కు నచ్చదంటూ వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

### జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసమే

# మంత్రివర్గంలోకి అజారుద్దీన్

కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ మరోసారి ట్విట్టర్ దాడి

జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించాలని ప్రజలకు పిలుపు

ఉపఎన్నికల కోసమే కాంగ్రెస్ ఆపదమొక్కులు మొక్కుతోందని విమర్శ

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు.

ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీఎట్టకేలకు క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు.

అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు.

జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు.

- జూబ్లీహిల్స్‌లో ఓడిస్తేనే గ్యారెంటీలు అమలవుతాయి
- దొంగ ఓట్లతో గెలవాలని చూస్తున్నారు: కేటీఆర్
- మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనంలో కేటీఆర్

హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకుంటున్నారని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ప్రభుత్వంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీఎట్టకేలకు మిగతా 2లో



జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌కు ఓటమి భయం



- బ్లీహిల్స్‌లో వెనుకపడిపోయిన కాంగ్రెస్.. బీఆర్ఎస్‌ను ఎలాగైనా నిలువరించడానికి ఆపసోపాలు పడుతున్నది.
- ఖబరస్తాన్‌కు భూకేటాయింపు బెడిసి కొట్టడంతో.. ముస్లిం మైనార్టీలను తమ వైపు తిప్పుకునేందుకు మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌కు మంత్రి పదవి కట్టబెడుతున్నది.

హైదరాబాద్: జూబ్లీహిల్స్‌లో వెనుకపడిపోయిన కాంగ్రెస్.. బీఆర్ఎస్‌ను ఎలాగైనా నిలువరించడానికి ఆపసోపాలు పడుతున్నది. ఖబరస్తాన్‌కు భూకేటాయింపు బెడిసి కొట్టడంతో.. మిగతా 2లో

## భారత్‌లో మాకు ఆల్ టైమ్ రికార్డ్ రెవెన్యూ

ముఖ్యంగా భారత్ వంటి అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో రికార్డు స్థాయిలో ఆదాయం సాధించినట్లు కంపెనీ సీఈఓ టిమ్ కుక్ వెల్లడించారు. ఐఫోన్ల అమ్మకాలు భారీగా పెరగడంతో ఇండియాలో తమకు ఆల్ టైమ్ రెవెన్యూ రికార్డ్ నమోదైందని ఆయన స్పష్టం చేశారు.కంపెనీ ఆర్థిక ఫలితాలను విడుదల చేసిన అనంతరం టిమ్ కుక్ విశ్లేషకులతో మాట్లాడారు. "భారత్, యూఏఈ వంటి వర్ధమాన మార్కెట్లలో కొత్త స్టోర్లను ప్రారంభించాం. మా అత్యుత్తమ ఉత్పత్తులతో ఈ ఏడాది అత్యంత రద్దీ సీజన్‌కు సిద్ధమవుతున్నాం" అని ఆయన తెలిపారు. అమెరికా, కెనడా, పశ్చిమ యూరప్, జపాన్, కొరియా వంటి డజన్ల కొద్దీ దేశాల్లో కూడా రికార్డు స్థాయి అమ్మకాలు నమోదైనట్లు టిమ్ కుక్ వెల్లడించారు. ఈ త్రైమాసికంలో ఐఫోన్ల ద్వారా ప్రపంచవ్యాప్తంగా 49 బిలియన్ డాలర్ల ఆదాయం వచ్చిందని, ఇది గత ఏడాదితో పోలిస్తే 6 శాతం అధికమని కంపెనీ పేర్కొంది. యాపిల్ సీఎఫ్‌ఓ కెవాన్ పరేఖ్ మాట్లాడుతూ... "భారత్‌లో ఆల్ టైమ్ రికార్డ్ నమోదు చేశాం. లాటిన్ అమెరికా, మధ్యప్రాచ్యం, దక్షిణాసియా వంటి అనేక అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో సెప్టెంబర్ త్రైమాసికంలో రికార్డులు సృష్టించాం" అని వివరించారు. 2025 ఆర్థిక సంవత్సరం నాలుగో త్రైమాసికంలో (సెప్టెంబర్ 27తో ముగిసిన) యాపిల్ మొత్తం 102.5 బిలియన్ డాలర్ల ఆదాయాన్ని ఆర్జించింది. ఇది గత ఏడాదితో పోలిస్తే 8 శాతం ఎక్కువ. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం ఆదాయం 416 బిలియన్ డాలర్లకు చేరుకుందని పరేఖ్ తెలిపారు.కొత్తగా విడుదలైన ఐఫోన్ 17, ఐఫోన్ 17 ప్రో, ప్రో మాక్స్, ఐఫోన్ ఎయిర్ లైనప్‌తో పాటు ఎయిర్‌పాడ్స్ ప్రో 3, యాపిల్ వాచ్ సిరీస్ అమ్మకాల వల్లే ఈ వృద్ధి సాధ్యమైందని కంపెనీ తెలిపింది. ఈ నేపథ్యంలో తమ వాటాదారులకు ప్రతి షేరుకు 0.26 డాలర్ల చొప్పున డివిడెండ్ చెల్లించనున్నట్లు యాపిల్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ ప్రకటించింది. ఈ డివిడెండ్ నవంబర్ 13న వాటాదారులకు అందనుంది.

## టాంజానియాలో వివాదాస్పదంగా ఎన్నికలు

ఉన్న చమా చా మపిందుజి(సీసీఎం) మరోసారి అధికారంలోకి రావాలని కోరుకుంటోంది. ప్రధాన ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇద్దరు నేతల్ని ఎన్నికల్లో పాల్గొనకుండా నిషేధం విధించింది. ఎన్నికల సంస్కరణలకు పిలుపునిచ్చిన ప్రధాన ప్రతిపక్ష నేత టుండు లిస్సును దేశద్రోహం నేరం కింద జైలులో పెట్టారు. రెండో అతిపెద్ద ప్రతిపక్ష పార్టీ అభ్యర్థి లుహా ఎంపినాను సైతం అనర్హుడిగా ప్రకటించారు. దీంతో, ప్రస్తుత అధ్యక్షురాలు సమియా సులుహు హసన్‌తో ఎన్నికల బరిలో చిన్నాచితకా పార్టీలకు చెందిన 16 మంది పోటీ పడ్డారు. వీరెవరూ ప్రచారం కూడా చేయలేదు. బుధవారం పోలింగ్ జరిగింది. జనం స్పందన అంతంతమాత్రంగానే ఉంది. నిరసన కారులు ఒక బస్సుకు, గ్యాస్ స్టేషన్‌కు నిప్పంటించారు. పలు చోట్ల పోలీస్‌స్టేషన్లపై దాడులకు దిగారు. పోలింగ్ స్టేషన్లను ధ్వంసం చేశారు. ఘర్షణల్లో ఒక పౌరుడు, ఒక పోలీసు అధికారి చనిపోయారు. దీంతో, ప్రభుత్వం బుధవారం సాయంత్రం వాణిజ్య రాజధాని దారెస్సలామ్‌లో కర్ఫ్యూ విధించింది. అయినప్పటికీ రాత్రి నిరసన ప్రదర్శనలు కొనసాగాయి. ఉద్యోగులను ఇళ్ల నుంచే విధులు నిర్వహించాలని ప్రభుత్వం కోరింది. అత్యవసరం కాని సిబ్బంది బయటకు రావద్దని సూచించింది. రహదారులపై ఆర్మీ అడ్డంకులను ఏర్పాటు చేసింది. సరైన పర్మిషన్లు లేని వారిని ఇళ్లకు పంపించి వేసింది. ప్రధాన ఎయిర్‌పోర్టుకు చేరుకునేందుకు నిరసనకారులు చేసిన ప్రయత్నాలను సైన్యం నిలువరించింది. కెన్యా సరిహద్దులకు సమీపంలో ఉన్న మంగాంగా పట్టణంలో నిరసనలు పెద్ద ఎత్తున జరిగాయి. వీరిని చెదరగొట్టేందుకు పోలీసులు జరిపిన లాఠీచార్జిలో పలువురు గాయపడ్డారు. వ్యాపార సంస్థలు పనిచేయలేదు. గురువారం వెలువడిన మొట్టమొదటి ఫలితాల్లో 272 నియోజకవర్గాలకు గాను 8 చోట్ల 96.99 శాతం ఓట్లు అధ్యక్షుడు హసన్‌కే పడినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ ఫలితాలపై యూరోపియన్ పార్లమెంట్ తీవ్రంగా స్పందించింది. 'టాంజానియాలో ఎన్నికలు స్వేచ్ఛగా జరగలేదు. నిష్పాక్షికమూ కాదు'అంటూ వ్యాఖ్యానించింది. ప్రజాస్వామ్యం, పౌరుల హక్కుల కోసం గట్టిగా నిలిచి పోరాడాలని ప్రజాస్వామ్య శక్తులకు పిలుపునిచ్చింది.

## పట్టణంలో 92. 3% పెన్షన్లు పంపిణీ : మున్సిపల్ అధికారి పి కృష్ణమోహన్ రెడ్డి





**కనిగిరి : ప్రజలకి చేరువ**

పట్టణంలోని ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు92.3% పంపిణీ చేసినట్లు మున్సిపల్ అధికారి పి కృష్ణమోహన్ రెడ్డి తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణం పరిధిలో 4249 పెన్షన్లు ఉండగా అందులో మొదటి రోజు 3925 ఫంక్షన్లో పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సచివాలయం సిబ్బంది ద్వారా ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు.

## పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేతలు

**పెద్ద చెర్లోపల్లి : ప్రజలకి చేరువ**





ఎన్టీఆర్ పింఛను భరోసాలో భాగంగా తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు డాక్టర్ సింహారెడ్డి ఆదేశాలమేరకు శనివారం టిడిపి నేతలు ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పెన్షన్ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం లో బడ్జెట్లో ఉన్నా కానీ ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఒకటో తేదీని తెల్లవారకముందే సచివాలయ సిబ్బందితో ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. అంతేకాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు అందజేయడం జరుగుతుంది అని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు అధికారులు పాల్గొన్నారు

## అజారుద్దీన్‌కు కేబినెట్లో చోటు కల్పించవద్దనే కుట్రలు కనిపిస్తున్నాయి

చేయడాన్ని ఆయన ఖండించారు. అజారుద్దీన్ ఎన్నో విజయాలు అందించారని ఆయన కొనియాడారు.దేశానికి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకోవద్దని లేఖలు రాయడం దారుణమని భట్టివిక్రమార్క అన్నారు. దేశ ఔన్నత్యాన్ని ప్రపంచ పటంలో నిలిపిన ఆయనను మంత్రివర్గంలోకి తీసుకుంటే అందరూ స్వాగతించాలని, కానీ ఆయనను వద్దంటూ లేఖలు రాయడమేమిటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు కోసమే బీజేపీ నేతలు ఈ లేఖ రాశారని ఆయన ఆరోపించారు. గత లోక్ సభ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సహకరించిందని అన్నారు. ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీజేపీ గెలవలేదని తెలిసే బలహీన వ్యక్తిని నిలబెట్టిందని, అదే సమయంలో అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి తీసుకోకుండా గవర్నర్‌పై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోందని ఆయన అన్నారు.ఈసీకి బీజేపీ ఫిర్యాదు చేయడంపై టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ సైతం స్పందించారు. మైనారిటీలకు మంత్రివర్గంలో అవకాశం ఇస్తే అడ్డుకునేలా బీజేపీ విషం చిమ్ముతోందని ఆయన మండిపడ్డారు. గొప్ప క్రీడాకారుడిని మంత్రివర్గంలోకి తీసుకుంటే అడ్డుకునే ప్రయత్నాలు ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఉప ఎన్నికల వేళ అజారుద్దీన్‌ను మంత్రివర్గంలోకి ఎలా తీసుకుంటారని బీజేపీ ప్రశ్నించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు.మొంథా తుపాను కారణంగా తెలంగాణలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసాయి. దీంతో అనేక ప్రాంతాల్లో వరదలు సంభవించడంతో జన జీవనం అస్తవ్యస్తం గా మారిపోయింది.తుఫాను నేపథ్యంలో సహాయ, పునరావాస చర్యల్లో భాగంగా జిల్లా కలెక్టర్లు **SDRF, PR** 27 నిధులు వాడుకొని, తదుపరి 30 రోజుల్లో **RATIFY** చేసుకోవాలని, నిధులకు సంబంధించి ఎటువంటి ఇబ్బంది లేదని కలెక్టర్లకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించారు. తుపాను నేపథ్యంలో.. సీఎం రేవంత్ రెడ్డి, యావత్ క్యాబినెట్ 48 గంటలు ముందుగా అందరినీ అలర్ట్ చేయడం, ప్రభుత్వ యంత్రాంగం అందుకు అనుగుణంగా స్పందించడంతో ప్రాణ నష్టాన్ని, భారీ ఆస్తి నష్టం నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోగలిగామని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం చెప్పుకొచ్చారు. అలాగే రాబోయే 24 గంటలు కలెక్టర్లు ఇతర అధికారులు సైక్లోన్, మాన్యువల్ దగ్గర పెట్టుకొని సహాయ, పునరావాస చర్యలు చేపట్టాలని డిప్యూటీ సీఎం వివరించారు.ఈ భీకర తుపాను కృష్ణాజిల్లా నుంచి నల్లగొండ, ఖమ్మం జిల్లా మీదుగా వెళ్లడంతో ఉత్తర తెలంగాణలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని డిప్యూటీ సీఎం తెలిపారు. అధికారులు అప్రమత్తమై పత్తి తడవకుండా టార్పాలిన్లు కప్పడం, గోదాముల్లోకి పత్తి పంటను షిఫ్ట్ చేయడంతో పత్తి పంటను కాపాడుకోగలిగం అన్నారు. తుపాను నేపథ్యంలో ఉత్తర, దక్షిణ సీఎండీలు మొదలుకొని విద్యుత్ శాఖలు సహాయ చర్యల్లో నిమగ్నమయ్యాయని డిప్యూటీ సీఎం తెలిపారు. భారీ తుఫాను వచ్చినప్పటికీ ఎక్కడ విద్యుత్ సమస్య తలెత్తకుండా మొబైల్ వ్యాన్లు పెట్టుకొని సిబ్బంది ఎప్పటికప్పుడు మరమ్మతులు చేసుకుంటూ ముందుకు వెళ్లారని డిప్యూటీ సీఎం వివరించారు.తుఫాను నేపథ్యంలో రెండు డిస్కాంల పరిధిలో 11. 33/11 కెవి సబ్ స్టేషన్లు దెబ్బతినగా ఏడు సబ్ స్టేషన్ లను తిరిగి పునరుద్ధరించారని గుర్తు చేశారు. అలాగే మిగిలిన వాటిని కూడా కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని భట్టి వివరించారు. 101. 33 కెవి లైన్లు దెబ్బతినగా అందులో 96 లైన్లను ఇప్పటికే పునరుద్ధరించారని.. మిగిలిన 5 లైన్లను పునరుద్ధరిస్తారని తెలిపారు. 11 కెవి లైన్లు 237 డామేజ్ కాగా ఇప్పటికే 227 లైన్లను పునరుద్ధరించారని వివరించారు. డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్ లు 171 దెబ్బతినగా 49 ప్రాంతాల్లో పునరుద్ధరించారని, మరో 122 ట్రాన్స్ఫార్మర్లను కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని డిప్యూటీ సీఎం వివరించారు. 638 విద్యుత్ స్తంభాలు దెబ్బతినగా 304 విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించారని, మరో 334 స్తంభాలను కొద్ది గంటల్లో పునరుద్ధరిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు. హైదరాబాద్ మహానగరం గ్లోబల్ కేపేబిలటీ సెంటర్ల (జీసీసీ)కు రాజధానిగా నిలుస్తోందని, దీనికి నిదర్శనమే అంతర్జాతీయ ఫుడ్ దిగ్గజం మెక్‌డొనాల్డ్స్ తమ గ్లోబల్ ఆఫీస్‌ను ఇక్కడ ఏర్పాటు చేయడమని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. తెలంగాణ ప్రతిభపై విశ్వాసం, ప్రభుత్వ పాలనపై నమ్మకంతోనే ఇలాంటి సంస్థలు తరలివస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. బుధవారం హైటెక్ సిటీలో 1.56 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన మెక్‌డొనాల్డ్స్ గ్లోబల్ ఆఫీస్‌ను ఐటీ, పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో కలిసి ఆయన ప్రారంభించారు. అమెరికా వెలుపల మెక్‌డొనాల్డ్స్ సంస్థ ఏర్పాటు చేసిన అతిపెద్ద కార్యాలయం ఇదే కావడం విశేషం.ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. మాజీ ప్రధానులు నెహ్రూ, పీవీ నరసింహారావు, మన్మోహన్ సింగ్ వంటి నేతల దూరదృష్టితో చేపట్టిన సంస్కరణల ఫలితంగానే హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా ఎదిగిందని గుర్తుచేశారు. ఒకప్పుడు మినార్లు, సరస్సులతో చారిత్రక నగరంగా ఉన్న హైదరాబాద్.. ఇప్పుడు డేటా, డిజైన్ రంగాల్లో గ్లోబల్ హబ్‌గా మారిందన్నారు.పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అత్యంత అనువైన వాతావరణం ఉందని ఐటీ మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, అందుబాటులో ఉన్న నైపుణ్యం కలిగిన మానవ వనరుల వల్లే అంతర్జాతీయ సంస్థలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్నారు. కేవలం టెక్నాలజీ కంపెనీలే కాకుండా, అన్ని రంగాలకు చెందిన సంస్థలు తమ కార్యాలయాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నాయని వివరించారు.

## జూబ్లీహిల్స్ ఉపఎన్నిక కోసమే మంత్రివర్గంలోకి అజారుద్దీన్

క్షేత్రస్థాయి వాస్తవాలను గ్రహిస్తున్నట్లు కనిపిస్తున్నదని చెప్పారు. అందుకే పూర్తిగా దిగజారిన పార్టీ పరువును కాపాడుకోవడానికి అడ్డగోలు ప్రయత్నాలు చేస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఆపద మొక్కులు మొక్కుతున్నదని ధ్వజమెత్తారు.జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం సినీ కార్మికులకు అడ్డగోలు వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోవడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేని విధంగా హైదరాబాద్ వీధుల్లో హడావుడిగా తిరగడం వంటివి ఆ పార్టీ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని చెప్పారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ డిపాజిట్ కోల్పోతేనే అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన ఆరు గ్యారంటీలు, 420 హామీలను అమలు చేస్తుందన్నారు. అందుకే కాంగ్రెస్, దాని నాయకత్వానికి గుణపాఠం చెప్పడానికి జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సరైన వేదిక అని చెప్పారు. ఈమేరకు కేటీఆర్ ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీని ఓడించడం ద్వారానే, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ప్రభుత్వం అమలు చేస్తుందని ఆయన అన్నారు. ఈ మేరకు ఆయన వరుస ట్వీట్లు చేశారు.జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా దక్కకుండా చిత్తుగా ఓడించాలని కేటీఆర్ ప్రజలకు పిలుపునిచ్చారు. అలాంటి ఓటమి రుచి చూస్తేనే అధికార పార్టీకి భయం పట్టుకుంటుందని, అప్పుడే పెండింగ్‌లో ఉన్న హామీల అమలుపై దృష్టి పెడుతుందని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన రెండేళ్ల తర్వాత కాంగ్రెస్ పార్టీకి క్షేత్రస్థాయి వాస్తవాలు అర్థమవుతున్నాయని ఆయన ఎద్దేవా చేశారు.ప్రస్తుతం జూబ్లీహిల్స్ ఉపఎన్నిక నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ 'ఆపదమొక్కులు' మొక్కుతోందని కేటీఆర్ విమర్శించారు. పార్టీ పరువు కాపాడుకోవడం కోసమే రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. ఇందులో భాగంగానే సినీ కార్మికులకు కొత్త వాగ్దానాలు చేయడం, మాజీ క్రికెటర్ అజారుద్దీన్‌ను కేబినెట్‌లోకి తీసుకోనుండడం, మంత్రులు గతంలో ఎన్నడూ లేనంత హడావుడిగా హైదరాబాద్ వీధుల్లో తిరగడం వంటివి చేస్తున్నారని ఆరోపించారు. ఇవన్నీ కాంగ్రెస్ తీవ్ర ఒత్తిడిలో ఉందనడానికి నిదర్శనమని కేటీఆర్ తెలిపారు.ఈ ఉపఎన్నికలో ప్రజలు కాంగ్రెస్‌కు గట్టిగా బుద్ధి చెబితేనే, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ దొంగ ఓట్లు నమోదు చేయించినట్లు తెలిసిందని, ప్రజలు ఎలాగూ ఓటు వేయరని తెలిసి, దొంగ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు విమర్శించారు. ఈ నియోజకవర్గంలో 13 వేల దొంగ ఓట్లు సృష్టించారని, ప్రజలు అప్రమత్తంగా లేకపోతే కాంగ్రెస్‌కు చెందిన వారు ఎవరో ఒకరు ఓటు వేస్తారని అనుమానం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి సోదరుడికే మూడు ఓట్లు ఉన్న విషయాన్ని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం జరిగిన 'మున్నూరు కాపు ఆత్మీయ సమ్మేళనం'లో కేటీఆర్ మాట్లాడుతూ, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారంలో మంత్రులు కొత్త వేషాలు వేసుకుని అభివృద్ధి చేస్తామని గల్లీ లీడర్లలా తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ప్రజలను అంగట్లో సరుకులా కొని ఉప ఎన్నికలో గెలిచేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందన్నారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి స్వయంగా బెదిరింపులకు పాల్పడుతున్నారని, ఆయన గెలిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఓటర్లు ఆలోచించాలని అన్నారు.

## ఎకరానికి రూ.10 వేల సాయం సరిపోదు.. రూ.50 వేలు ఇవ్వాలి

ఒక్కో ఎకరానికి రూ.50వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.భారీ వర్షాలకు రైతన్నల ఆరుగాలం కష్టం నీటిపాలైందని ఆవేదన వ్యక్తం చేశారు. చేతికొచ్చిన పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని పేర్కొన్నారు. భారీ వర్షాలు రైతులకు ఎంతటి నష్టాన్ని మిగిల్చాయో సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో తారవ్వ అనే మహిళా రైతు ఆవేదన చూస్తే అర్థమవుతున్నదని తెలిపారు.తారవ్వ అధికారుల కాళ్లు పట్టుకున్న వీడియోను కవిత సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయని తెలిపారు. ఇలాంటి కష్టకాలంలో రైతులకు ప్రభుత్వం భరోసానివ్వాల్సిన అవసరం ఉన్నదని అభిప్రాయపడ్డారు. కాబట్టి ఒక్కో ఎకరానికి రూ.50వేలతో పాటు యాసంగి పంటల సాగు కోసం ఉచితంగా విత్తనాలు, ఎరువులు ఇచ్చి, రైతు భరోసా సాయాన్ని త్వరగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు.మొంథా తుపాను కారణంగా నష్టపోయిన రైతులను ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆదుకోవాలనీ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.తెలంగాణ జాగృతి జనం బాట కార్యక్రమంలో భాగంగా కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్, మక్తపల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు.ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. మొంథా తుపాను కారణంగా రైతులు దారుణంగా నష్టపోయారనీ.. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నెలల తరబడిగా కొనుగోళ్లు చేయకపోవడం, దానికి తోడు వర్షాల కారణంగా రైతు పరిస్థితి దయనీయంగా మారిందనీ అన్నారు. ప్రభుత్వం ఎకరాకు రూ. పది వేలు పరిహారం ఇస్తామంటే ఏ మూలకు సరిపోదనీ, రైతులకు మేలు జరగాలంటే ఎకరాకు రూ. 50 వేలు పరిహారం ఇవ్వాలనీ డిమాండ్ చేశారు. మొలకెత్తిన, బూజు పట్టిన, తేమ శాతం ఎక్కువ ఉన్నా సరే ధాన్యం కొనుగోలు చేయాలనీ అన్నారు. నెల రోజులుగా ధాన్యం కుప్పలు పోసి ఉంచారనీ.. ఇప్పుడు ప్రకృతి వైపరీత్యం కారణంగా ధాన్యమంతా తడిసి పోయింది. వర్షాల కారణంగా ఇంకా నష్టం వాటిల్లే పరిస్థితి ఉందనీ అన్నారు. ధాన్యానికి మొలకలు వస్తున్నాయనీ ఇలాంటి సందర్భంలో తేమ శాతం 17 కన్నా తక్కువ ఉండాలని మిల్లర్లు కండిషన్లు పెడుతున్నారని అన్నారు.కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు అసలు కొనుగోలు కేంద్రాలే ఎందుకు ప్రారంభించలేదని కలెక్టర్ ని ప్రశ్నిస్తున్నానని, అసలు ఐకేపీ సెంటర్లు లేకుండా డైరెక్ట్ గా ధాన్యం మిల్లర్లే కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నానని అన్నారు. ఐకేపీ సెంటర్ల నుంచి మిల్లర్ల వద్దకు ధాన్యం తీసుకెళ్లేందుకు రైతులకు అదనంగా ఖర్చు అవుతోందనీ, తేమ శాతం ఎక్కువ ఉన్న, బూజు పట్టిన, మొలకలు వచ్చిన సరే ధాన్యం కొనుగోలు చేసేలా మిల్లర్లకు ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వాలనీ కోరారు. భూమి దస్తావేజులు లేవంటూ కౌలు రైతుల ధాన్యం కొనడం లేదని చెబుతున్నారనీ, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. ఇప్పుడు రైతులను ఇబ్బంది పెట్టటం సరికాదు అన్నారు.రైతులకు ధాన్యం కొనేలా వెసులుబాటు ఇవ్వండనీ అన్నారు. కొనుగోలు కేంద్రాలు తక్షణమే ప్రారంభించాలనీ, వర్షాల కారణంగా చాలా జిల్లాల్లో వరి మొత్తం ఒరిగిపోయింది. అసలు కోసే పరిస్థితి కూడా లేదు. వాటికి సంబంధించిన నష్టాన్ని కూడా ప్రభుత్వం రైతులకు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇప్పటి వరకు పంట నష్టం అంచనా వేయలేదు. ప్రభుత్వం, కలెక్టర్, అధికారులు ఏం చేస్తున్నారు? అని నిలదీశారు. అధికారులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని, మొంథా తుపాను పై రివ్యూ చేసి రైతులకు న్యాయం చేయాలని అన్నారు.

## శత్రువుల ఇంట్లోకి చొరబడి మరీ కొడతాం

సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుజరాత్‌లోని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ఆపరేషన్ సిందూర్' ద్వారా శత్రు భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగలమని భారత్ నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు."ఎవరైనా భారత్ వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే, భారత్ వారి ఇంట్లోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచమంతా చూసింది. ఈ రోజు పాకిస్థాన్‌కు, ఉగ్రవాద నిర్వాహకులకు భారత్ అసలైన శక్తి ఏంటో బాగా తెలుసు" అని ప్రధాని అన్నారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి, సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఆయన పేర్కొన్నారు.జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ప్రధాని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపించారు. కేవలం బాహ్య శత్రువులకే కాకుండా నక్సలిజం, చొరబాట్లు వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడంలో కూడా తమ ప్రభుత్వానికి పటేల్ ఆదర్శాలే మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు."2014కు ముందు దేశంలోని అనేక ప్రాంతాల్లో నక్సలైట్లు సమాంతర పాలన సాగించారు. పాఠశాలలు, ఆసుపత్రులను పేల్చివేస్తుంటే, నాటి ప్రభుత్వాలు నిస్సహాయంగా చూశాయి. మేము అర్బన్ నక్సల్స్‌పై కఠినంగా వ్యవహరించాం. దాని ఫలితాలు ఇప్పుడు కనిపిస్తున్నాయి. గతంలో 125 జిల్లాల్లో ఉన్న నక్సల్స్ ప్రభావం ఇప్పుడు కేవలం 11 జిల్లాలకే పరిమితమైంది" అని మోదీ వివరించారు.చొరబాట్లు దేశ ఐక్యతకు పెను ముప్పుగా పరిణమించాయని ప్రధాని హెచ్చరించారు. "గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను పణంగా పెట్టాయి. దేశం బలహీనపడినా చొరబాటుదారుల కోసం పోరాడేవారు పట్టించుకోరు. కానీ దేశ భద్రత, గుర్తింపు ప్రమాదంలో పడితే ప్రతి పౌరుడూ ప్రమాదంలో పడినట్లే. అందుకే, చట్టవిరుద్ధంగా నివసిస్తున్న ప్రతి చొరబాటుదారుడిని దేశం నుంచి తొలగించాలని మనం సంకల్పించుకోవాలి" అని ఆయన పిలుపునిచ్చారు.భిన్నత్వంలో ఏకత్వం అనే పటేల్ సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు. "ఐక్య భారతదేశంలో విభిన్న ఆలోచనలను గౌరవించాలి. అభిప్రాయ భేదాలు ఉండొచ్చు, కానీ హృదయాల్లో భేదాలు ఉండకూడదు" అని ఆయన అన్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ 182 మీటర్ల ఎత్తైన పటేల్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, హాజరైన వారితో ఏక్తా దివస్ ప్రతిజ్ఞ చేయించారు. 2014 నుంచి ప్రతి ఏటా అక్టోబర్ 31న సర్దార్ పటేల్ జయంతిని జాతీయ ఐక్యతా దినోత్సవంగా జరుపుకుంటున్న విషయం తెలిసిందే.బిహార్‌ను అభివృద్ధి చేసే ఉద్దేశ్యం కాంగ్రెస్, ఆర్జేడీలకు ఏమాత్రం లేదని ప్రధాని మోదీ అన్నారు. ముజఫర్‌పూర్‌లో జరిగిన భారీ ర్యాలీలో విపక్షాలపై ఆయన విమర్శల వర్షం కురిపించారు.ఎన్డీయే ప్రభుత్వమే నిక్కచ్చిగా బిహార్ అభివృద్ధి కోసం పనిచేస్తుందన్నారు. అదే సమయంలో సంస్కృతీ సంప్రదాయాలకు కూడా ఎన్డీయే కూటమి విలువనిస్తుందన్నారు. కానీ విపక్షాలు మాత్రం సంప్రదాయాలను అవమానిస్తారని ఆగ్రహం వ్యక్తంచేశారు. పవిత్రమైన 'ఛఠ్ పూజ' పండుగను విపక్షాలు కించపరిచాయని, బిహారీలు పవిత్రంగా చేసుకునే ఈ పండుగ వారి దృష్టిలో డ్రామాలని మోదీ అన్నారు.తమ ప్రభుత్వం ఈ పండుగకు యునెస్కో గుర్తింపు తెచ్చేందుకు ప్రయత్నిస్తోందని చెప్పిన ఆయన.. ఈ పండుగను, ఛఠీ మాతను కించపరిచిన విపక్షాలను ఎన్ని తరాలు గడిచినా బిహారీలు క్షమించరన్నారు. బుధవారం ఇదే నియోజకవర్గంలో ప్రసంగించిన విపక్ష నేత రాహుల్ గాంధీ.. ఛఠ్ పూజ సందర్భంగా యమునా నదిలో మోదీ మునగడం అంతా పెద్ద డ్రామా అన్నారు. ఈ వ్యాఖ్యలపై అధికార ఎన్డీయే కూటమి నేతలు మండిపడ్డారు. ఈ పండుగ విశిష్టత రాహుల్‌కు తెలియదనే విషయం ఈ వ్యాఖ్యలతో స్పష్టం అవుతోందని కేంద్ర మంత్రి అమిత్ షా అన్నారు. ప్రధాని మోదీని అవమానించిన రాహుల్.. ఛఠీ మాతను కూడా కించపరిచారని గుర్తుచేశారు. 'మీ పార్టీ నేతలు పీఎం తల్లిని అవమానిస్తే.. మీరు ప్రధానితోపాటు ఛఠీ మాతను కూడా కించపరిచారు. నవంబరు 14న బాక్సులు తెరిచినప్పుడు మీ మహాకూటమి తుడిచిపెట్టుకుపోతుంది' అంటూ విమర్శించారు.

## ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పనిచేస్తా...

తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణం చేసిన విషయం తెలిసిందే.ఈ క్రమంలోనే మంత్రి అజారుద్దీన్ మీడియాతో మాట్లాడుతూ.. కుటుంబ సభ్యులు, పార్టీ ముఖ్య నేతలు, కుటుంబ సభ్యుల ఎదుట మంత్రిగా ప్రమాణం చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ హై కమాండ్‌కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. దేశ ప్రజలందరికీ తానేంటో తెలుసని..తనకు ఎవరి సర్టిఫికేట్ అవసరం లేదని కామెంట్ చేశారు. ఏ శాఖ ఇచ్చినా నిబద్ధతతో పని చేస్తానని.. తనకు ఏ శాఖ ఇవ్వాలో సీఎం నిర్ణయం తీసుకుంటారని అన్నారు. ఎవరో చేసిన కామెంట్స్‌కు తాను సమాధానం చెప్పాల్సిన అవసరం లేదని కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించేందుకు మంత్రి అజారుద్దీన్ నిరాకరించారు.తెలంగాణ రాష్ట్ర మంత్రిగా కాంగ్రెస్ సీనియర్ నేత, భారత జట్టు మాజీ కెప్టెన్ మహమ్మద్ అజారుద్దీన్ ప్రమాణం చేశారు.ఆయనతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణస్వీకారం చేయించారు. రాజ్‌భవన్ లోని దర్బార్ హాలులో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా సీఎం రేవంత్ రెడ్డి , స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు.అదేవిధంగా మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దామోదర్ రాజనర్సింహ, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ రామకృష్ణ రావు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మహమ్మద్ అజారుద్దీన్‌కు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులంతా ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. సరిగ్గా మధ్యాహ్నం 12.25కు ప్రారంభమైన ప్రమాణ స్వీకార కార్యక్రమం కేవలం 9 నిమిషాల్లో ముగిసింది.తనకు మంత్రి పదవి ఇవ్వడంపై బీజేపీ నేత కిషన్ రెడ్డి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని, తనకు ఎవరి సర్టిఫికెట్ అవసరం లేదని మహమ్మద్ అజారుద్దీన్ అన్నారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ, తనపై వచ్చినవి ఆరోపణలు మాత్రమేనని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న విమర్శలు సరికాదని ఆయన అన్నారు. తనపై ఒక్క కేసులో కూడా నేరం రుజువు కాలేదని ఆయన స్పష్టం చేశారు.తన గురించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పూర్తిస్థాయి అవగాహన లేదని వ్యాఖ్యానించారు. తన దేశభక్తి గురించి విమర్శలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా తనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. తనకు మంత్రి పదవి రావడానికి, జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. ఈ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తప్పకుండా గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.మంత్రిగా అవకాశం కల్పించినందుకు ఏ శాఖ ఇచ్చినా ఇబ్బంది లేదని అజారుద్దీన్ అన్నారు. మంత్రి పదవి దక్కినందుకు చాలా సంతోషంగా ఉందని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. దేశద్రోహులకు మంత్రి పదవి ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించిన విషయం తెలిసిందే. ఈ వ్యాఖ్యలపై అజారుద్దీన్ పై విధంగా స్పందించారు.

# స్మార్ట్ రైస్ కార్డులను ప్రైవేట్ వ్యక్తులచే పంపిణీ చేయడం సరైన పద్ధతి కాదు. : అబ్దుల్ గఫార్

**కనిగిరి : ప్రజలకి చేరువ**
పేదలకు నిత్యవసర సరుకులైన రేషన్ పంపిణీ చేయు స్మార్ట్ రైస్ కార్డులను ప్రైవేట్ వ్యక్తులచే పంపిణి చేయడం సరియైన పద్ధతి కాదని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు.శనివారం కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ కనిగిరి రెవిన్యూ డివిజనల్ కార్యాలయంలో రెవెన్యూ డివిజనల్ అధికారి కేశవ వర్ధన్ రెడ్డి కీ వినతిపత్రం అందజేసి రాష్ట్ర ప్రభుత్వం పేదలకు పాత రేషన్ కార్డులు స్థానంలో క్రొత్త స్మార్ట్ రేషన్ కార్డు క్యూఆర్ కోడ్ మరియు స్కాన్ అవకాశాన్ని పొందుపరిచి ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా ఉండాలని సదురు పథకాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చి ఎన్నో కోట్లు ఖర్చు పెట్టి స్మార్ట్ రేషన్ కార్డులు ముద్రించి పంపిణీ చేసి ఉన్నారు. ప్రభుత్వం సదరు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయవలసిన బాధ్యత సచివాలయ ఉద్యోగులకు మరియు రేషన్ డీలర్లకు చట్ట ప్రకారం పంపిణి చేయమని ప్రభుత్వం ఆదేశించడం జరిగింది.కనిగిరి ప్రాంతంలో ప్రైవేట్ వ్యక్తుల ద్వారా స్మార్ట్ రేషన్ కార్డు పంపిణీ చేసిన కారణంగా చాలా అవకతవకలు కలిగి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు సరిగా అమలు కాక రేషన్ కార్డు ప్రజలకు అందకపోవడంతో ఎవరిని అడగాలో అర్థం కాక చాలా ఇబ్బంది పడుచున్నారు.ప్రయివేట్ వ్యక్తుల రేషన్



కార్డ్ పంపిణీ కార్యక్రమం ఆపివేసి బాధ్యతాయుతంగా స్మార్ట్ రేషన్ కార్డులు ప్రజలకు అందే విధంగా సమగ్రమైన దర్యాప్తు జరిపి ప్రతి లబ్ధిదారునికి క్రొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందే విధంగా చర్యలు తీసుకొని ప్రభుత్వ అధికారులు భాధ్యత యుతంగా పనిచేసి విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరగా కనిగిరి ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామన్నారు.

# శిధిలావస్థకు చేరిన పాఠశాల భవనం పరిశీలించిన

**పాడేరు ప్రజలకి చేరువ ప్రతినిధి ప్రతినిధి**
అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు నియోజకవర్గం, జి. మడుగుల మండలం, బీరం పంచాయతీ,అగంపాడు గ్రామం పత్రిక ప్రకటన: అగంపాడు గ్రామం పర్యటనలో భాగంగా శిధిలావస్థకు చేరిన పాఠశాల భవనాన్ని పరిశీలించిన అనంతరం,జనసేన పార్టీ అధికార ప్రతినిధి బొంకుల దివ్యలత మాట్లాడుతూ ఇప్పటికే పలుమార్లు అధికారులకు పిర్యాదు చేసినట్లు సమాచారం అందిందని.అయినప్పటికీ ఎవరూ పట్టించుకోకపోవడంతో మొంథా తుఫాను ప్రభావం వల్ల వర్షం కారణంగా బిల్డింగ్ పూర్తిగా కూలిపోయేలా ఉందనీ, దీనివల్ల పిల్లలకు ప్రమాదం జరుగుతుందని



స్థానికులు వెల్లడించడం బాధాకరం అన్నారు.తక్షణమే విద్యాశాఖ అధికారులు స్పందించి ఈ పాఠశాల భవనాన్ని పునర్నిర్వించాలని కోరుచున్నామన్నారు. పాఠశాలలో సరైన సదుపాయాలు కల్పించి విద్యను అభ్యసించేలా ఉపాధ్యాయులను నిర్మించాలని, విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలని సూచించారు. గ్రామస్తులకు భరోసా కల్పిస్తూ కూటమి ప్రభుత్వం పేద మధ్య తరగతి కుటుంబాలకు స్వచ్ఛమైన విద్యను అందించడంలో ముందుంటుందని,ఈ సమస్య త్వరలోనే ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం దృష్టికి వెళ్తుందని,జనసేన పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్పందించేలా ప్రయత్నం చేస్తామని హామీ ఇచ్చారు. నూతన పాఠశాల భవనానికి జనసేన శ్రేణులు, కూటమి శ్రేణులు అందరూ అండగా ఉంటామని భరోసానిచ్చారు.ఈ కార్యక్రమంలో గండేరి.సత్యారావు, గండేరి రాజబాబు, గండేరి పూలసారి, మోరీ పిట్టచారి, గండేరీ.వెంకటేశ్వర్ రావు, కీముడు నారాయణ చారి, కిముడు.సాయిబాబు గండేరి.చిట్టిబాబు, గండేరి.సూరిబాబు,జి. అపలమ్మ, వరాలమ్మ, రోష్ని, భువనేశ్వరి, కొండమ్మ, కూటమి శ్రేణులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యాల కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంది









**- ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**
**- మాలకొండలో రూ.15 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన.**

**కందుకూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**
శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు.శనివారం ఉదయం శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల సౌకర్యార్థం రూ. 15 లక్షల వ్యయంతో చేపట్టిన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వాటిలో భాగంగా రూ. 8 లక్షల నిధులతో ఆర్‌సిసి రిటైనింగ్ వాల్ నిర్మాణం, రూ. 7 లక్షల వ్యయంతో కొత్త టాయిలెట్ కాంప్లెక్స్ నిర్మాణానికి ఎమ్మెల్యే అధికారులతో కలిసి కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు అందించే అన్నప్రసాదం నాణ్యత విషయంలో ఎటువంటి రాజీ ఉండకూడదని, స్వామివారి దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడికి సులభంగా దర్శనం లభించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు.అనంతరం అన్నదాన ప్రసాద భవనంలో భక్తులకు అందుతున్న అన్న ప్రసాదాలను పరిశీలించి, వాటి నాణ్యత విషయం గురించి భక్తుల అభిప్రాయాలు తెలుసుకున్నారు. అలాగే దేవస్థానం పరిసర ప్రాంతాలను పరిశీలించి శుభ్రత, సౌకర్యాల మెరుగుదలపై అధికారులకు పలు సూచనలు చేశారు.ముందుగా ఆలయ దిగువ భాగంలో దేవస్థానం రూముల వద్ద ఆలయ అధికారులతో కలిసి మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో చంద్రశేఖర్, వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, ప్రగడ శ్రీనివాసులు, చెరువుపల్లి మాల్యాద్రి, మన్నం మాధవరావు, కామినేని అశోక్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 90.38 శాతం పింఛన్ల పంపిణీ

**పొన్నలూరు ప్రజలకి చేరువ ప్రతినిధి**
మండలంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు 90.38% పంపిణీ చేయడం జరిగిందని పొన్నలూరు ఎంపీడీవో సుజాత తెలిపారు. మండలంలో 6069 లబ్ధిదారులు ఉండగ మొదటిరోజు శనివారం 5486 మందు లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. నిబంధనల ప్రకారం సకాలంలో లబ్ధిదారులకు అందజేసి మండలం లో 90.38% అందజేయడం జరిగిందన్నారు.



## బల్లిపల్లి ప్రాంతంలో ఆధ్యాత్మిక క్షేత్రం రూపకల్పనకు చర్యలు : శాసనసభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి







**కనిగిరి : ప్రజలకి చేరువ**
మండలంలోని బల్లిపల్లి ప్రాంతంలో ఆధ్యాత్మిక క్షేత్రం రూపకల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. బల్లిపల్లి గ్రామంలోని ట్రిపుల్ ఐటీ కళాశాల నిర్మాణం కోసం కేటాయించిన స్థలం పక్కనే ఎత్తయిన కొండ ప్రాంతం చుట్టూ నిర్మించ తలపెట్టిన గిరి ప్రదక్షణ ప్రదేశాన్న ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కనిగిరి నియోజకవర్గంలో ప్రసిద్ధి చెందిన భైరవకోన, మిట్టపాలెం శ్రీ నారాయణస్వామి, మాలకొండ లక్ష్మీనరసింహస్వామి క్షేత్రాలు ఉన్నాయని, అదే రీతిలో ట్రిపుల్ ఐటీ కళాశాల నిర్మించే ప్రాంతం వద్ద ఉన్న ఎత్తైన కొండ చుట్టూ గిరి ప్రదక్షణ నిర్మాణం చేపట్టాలనే భక్తుల కోరిక మేరకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొండపై శివలింగం ప్రతిష్టించి, శివ పంచాయతనం చేసి ఆధ్యాత్మిక క్షేత్రానికి రూపకల్పన చేస్తామన్నారు. పక్కనే 50 ఎకరాల స్థలంలో టీటీడీ సహకారంతో గోశాలను నిర్మిస్తామన్నారు. అందుకోసం సిద్ధాంతులను పిలిపిస్తామని, ఇప్పటికే పనులు ప్రారంభించామని, అన్ని అనుకూలించి ఆ భగవంతుడి సంకల్పంతో వచ్చే శివరాత్రి నాటికి పనులు దిగ్విజయం చేస్తామన్నారు.

# తుఫాన్ బాధితులకు నిత్యావసర సరుకులు అందజేత.

**- ప్రజా మార్పు, జి.ప్రసాద్ రావు**



కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలమేరకు కనిగిరి మున్సిపాలిటీ 3 వ వార్డు శంఖవరం లోని తుఫాన్ బాధితులకు సహాయార్థం నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న టౌన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు షేక్ ఫిరోజ్, వార్డు అధ్యక్షులు ఏనుగు శ్రీను, బీసీ సెల్ అధ్యక్షులు పెన్నా వెంకటేశ్వర్లు, సైకం మాలకొండారెడ్డి, పెన్నా ఏడుకొండలు, మహమూద్ ఖాసిం, టెండూల్కర్, సాకం శివ రామి రెడ్డి , కొర్లపాటి నవీన్, రమణయ్య, నీలిశెట్టి అంజి, నాగ తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా నిలిచిన అధికారులు,కూటమి నాయకులు.

**కనిగిరి : ప్రజలకి చేరువ**
మొంథా తుఫాన్ నేపథ్యంలో కనిగిరి మండలం బల్లిపల్లి పంచాయతీ విశ్వనాధపురం లోని ఇటీవల కురిసిన వర్షాలకి పూరి గుడిసెలు పూర్తిగా తడవడంతో తినటానికి ఇబ్బంది పడుతున్నారు. ఈ సందర్భంగా
కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కొండ కృష్ణారెడ్డి ఆదేశాలు ప్రకారం స్థానిక తెలుగుదేశం జనసేన నాయకులు స్పందించి తక్షణమే నిత్యావసర సరుకులు బియ్యం కూరగాయలు అందచేసారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో విజయలక్ష్మి,రేషన్ డీలర్ గంగా భవాని,టీడీపీ అధ్యక్షులు గురుస్వామి రెడ్డి,ఏఎంసి డైరెక్టర్ కొండలరావు, చెరువులు ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, బాలకృష్ణ, అమరేంద్ర, జనసేన నాయకులు మధు నాయుడు మరియుతదితురులు పాల్గొన్నారు.



# ఐ ఎ ఎస్ లా! అదానికి ఎజెంట్లా!??

దేవరాపల్లి ప్రజలకి చేరువ ప్రతినిధి ప్రతినిధి

ఐ ఎ ఎస్ లు చదువు కుని అదాని నవయుగ కంపెనీలకు ఎజెంట్లుగా వ్యహరించడం ఆది వాసీలను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టాలని చూడటం అత్యంత దుర్మార్గపు చర్యని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డి వెంకన్న శనివారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. గిరిజన ప్రాంతంలో హైడ్రో పవర్ ప్లాంట్లు ఒప్పందాలకు సంబంధించిన జిఒ నెంబర్లు 2, 13, 51 లను రద్దు చేయాలని గత కొంత కాలంగా పోరాడుతున్న ఆదివాసీలకు అవ గాహన లేక పోవడంతో ఉద్యమాలు చేస్తున్నారని ప్రాజెక్టులు వల్ల ఆదివాసిలకు గిరిజనులకు నష్టం జరగదని 4,500 మందికి పత్యేక్షంగా ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కలుగు తాయని కంపెనీ ద్వారా నష్ట పోయిన వారికి అంగన్వాడీ బిల్డింగ్ లు కమ్యూనిటీ హాల్స్ రోడ్లు,ఇల్లులు పోయిన వారికి పున రావాసం క్రింద 8 లక్షలు వరకు పరిహారం ఇస్తారని అదాని నవయుగ కంపెనీలు ఎజెంటు లాగ! అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడటం హస్య స్పదంగా ఉందన్నారు ఎక్కడైనా ఐఎఎస్ హోదాలో ఉన్న కలెక్టర్లు ప్రజలు మనోభావాలను అర్థం చేసుకుని వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి నివేదిక పంపించి మెజార్టీ ప్రజలకు న్యాయం చేయాలని చూడాలి తప్ప జీవ నోపాధి కోసం తమ మనుగడ కోసం ఉద్య మాలు చేస్తున్న ఆదివాసీ గిరిజనులకు అవ గాహన లెదని అర్థం చేసు కోవడం లేదని అబద్ధపు మాటలతో గిరిజనులకు మాయమాటలు చెప్పి కంపినీలకు అనుకూలంగా ఒప్పించడం కోసం పూనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు అనిచి వేత ఎక్కడ ఉంటే తిరుగు బాటు అక్కడ ఉంటుందని ఆదివాసీలకు ఉద్యమాలు కోత్తెమి కాదని కలెక్టర్ గుర్తించాలని పేర్కొన్నారు,హైడ్రో పవర్ ప్రాజెక్టుల వల్ల ఆదివాసీ గ్రామాలు, భూములు,అడవులు పర్యవరణం సహజ వనరులు నష్ట పోవని కలెక్టరే గిరిజనులు ఉద్య మాన్ని తప్పు దోవ పట్టించె విధంగా ప్రచారం చేయడం అత్యంత దుర్మార్గ మన్నారు,దీన్ని ప్రజాస్వామ్య వాదు ప్రజాసం ఘాలు స్వచ్ఛంద సంస్థలు తీవ్రంగా ఖండించాలని కోరారు. పెదకోట రైవాడ కు విద్యుత్ ఉత్పత్తి పెంచు కోవ డానికి ఇచ్చిన జీవో నెంబరు 51 రైవాడ ప్రాజెక్టుకు పూర్తిగా క్యాచ్ మెంట్ ఎరియాలో ఉందని ఈ జివో వల్ల వేలాది ఎకారాలు పంట భూములు లక్ష లాది మంది విశాఖ త్రాగు నీటి అవసారాలకు నష్టం వస్తుందని కలెక్టర్ కు తెలుసా! అని ప్రశ్నించారు? చిట్టం వలస,గుజ్జెలి వద్ద హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలతో నాలుగు మండలాల పరిధిలోని 15 పంచాయతీల్లో 145 ఆది వాసీ గ్రామాలు జల సమాధి అవుతాయని,గిరిజనులు అందోన చేందుతున్నారని తెలిపారు, వేలాది ఎకారాలకు సాగునీరు లక్షలాది మందికి త్రాగునీరు అందిస్తున్న రైవాడ క్యాచ్ మెంట్ ఎరియాలో హైడ్రోపవర్ ప్రాజెక్టులకు ఎలా అనుమతులు ఇస్తారని రైతులు అందోన చేందు తుంటే ఈప్రాజెక్టులతో ఉపాధి వస్తుందని ఉద్యోగాలు వస్తాయని నమ్మించాలని చూడటం దారుణ మన్నారు,కలెక్టర్ గారు గిరిజన చట్టాలకు గిరిజనులకు రక్షకునిగా ఉండాలి తప్ప నవయుగ, అదాని ప్రైవేటు సంస్థలకు సేవకునిగా ఉండ రాదని ఆదివాసీలను గిరిజనుల



ను ఒప్పించే కంటే అదాని నవయుగ కంపెనీలు యాజ మాన్యంను ఒప్పించి గిరిజనుకు నష్టం కలుగకుండా వెనుకకు పంపాలని చూస్తే కలెక్టర్ కి గౌరవం దక్కుందని తెలిపారు. గిరిజనులు మనో భావాలను అర్దం చేసు కోని వాస్తవ పరిస్థితులను ప్రభుత్వానికి వివ రించాలని తక్షణమే ఏజెన్సీలో హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణానికి ఇచ్చిన జిఒలతో పాటు పెదకోట రైవాడ క్యాచ్ మెంట్ ఎరియాలో ఇచ్చిన జివో నెంబరు 51 ని తక్షణమే రద్దు చేయాలని వెంకన్న డిమాండ్ చేసారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఉగ్ర.









కనిగిరి : ప్రజలకి చేరువ

ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు సచివాలయ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పంపిణీ చేయడం శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. మండలంలోని నందన మారెళ్ల పంచాయతీలో శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కార్యక్రమంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు. కూటమి ప్రభుత్వం పెన్షన్లు ప్రతినెలా ఒకటో తారీఖున పంపిణీ చేస్తుందని లబ్ధిదారులు ఎవరు ఇబ్బంది పడకూడదని ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒకటో తారీకు ఇవ్వాలని అన్నారు. అంతేకాకుండా కూటమి ప్రభుత్వం అధికారంలోకి గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందుతున్నాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కొండా కృష్ణారెడ్డి,, నాగిరెడ్డి, పిచ్చాల శ్రీనివాస్ రెడ్డి, నంబూరు వెంకటేశ్వర్లు, బాలు ఓబుల్ రెడ్డి, సుబ్బారావు నరసింహారావు శివరామిరెడ్డి రమణయ్య గుదే రమణయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు .

# తుఫాను బాధితులకు అన్ని విధాల ఆదుకుంటాం జె సి. గోపాలకృష్ణ

చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి

తుఫాను ప్రభావిత ప్రాంతాలలో బాధిత ప్రజల సాధారణ జీవితానికి ఎలాంటి ఇబ్బందీ కలగకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాలకృష్ణ తెలిపారు. శనివారం మద్దిపాడులోని పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందుతున్న వారికి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం ఆర్థిక సహాయం, నిత్యవసర వస్తువులను స్థానిక శాసనసభ్యులుబి.ఎన్.విజయ్ కుమార్, రాష్ట్ర పొగాకు ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య చైర్మన్.జయంతిబాబులతో కలిసి అందజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ పునరావాస కేంద్రంలో ఉన్నవారికి 25 కేజీల బియ్యం, కేజీ పంచదార, కేజీ కందిపప్పు, కేజీ పామ్ ఆయిల్, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళదుంపలను ఇస్తున్నామన్నారు. మత్స్యకార కుటుంబాలు అయితే ఈ నిత్యవసర సరుకులతో పాటు 50 కేజీల బియ్యం ఇస్తున్నట్లు చెప్పారు. పునరావాస కేంద్రంలో ఆశ్రయం పొందిన ప్రతి వ్యక్తికి వెయ్యి రూపాయలు చొప్పున, ముగ్గురు ఉంటే మూడు వేలు లేదా గరిష్టంగా కుటుంబానికి 3000 ఆర్థిక సహాయాన్ని కూడా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం అందిస్తున్నామన్నారు. శాసనసభ్యులు మాట్లాడుతూ పునరావాస కేంద్రాల నుంచి ఇంటికి వెళ్లిన తర్వాత తక్షణ జీవనాధారం కోసం ప్రభుత్వం ఈ విధమైన సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. జిల్లా యంత్రాంగం సమర్థంగా పనిచేయటం ద్వారా ప్రాణ



నష్టాన్నినివారించగలిగామన్నారు. వివిధ రూపాలలో జరిగిన నష్టానికి కూడా ప్రభుత్వం సహాయం చేస్తుందన్నారు. జయంతి బాబు మాట్లాడుతూ జిల్లాలో దెబ్బతిన్న పంటల వివరాలను అధికారులు సేకరిస్తున్నారని చెప్పారు. ఈ వివరాలను ప్రభుత్వానికి పంపించి త్వరగా పరిహారం వచ్చేలా చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జ్యోతి, తహసిల్దార్ ఆదిలక్ష్మి, ఇతర అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గిరి గ్రామాల్లో పింఛను పంపిణీ చేసిన సురేష్ కుమార్



పాడేరు ప్రజలకి చేరువ ప్రతినిధి

ఎన్టీఆర్ పింఛను భరోసాలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత,ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలమేరకు శనివారం తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి కోడా.వెంకట సురేష్ కుమార్ గుత్తులపుట్టు, గబ్బంగి పంచాయతీల్లో గుత్తులపుట్టు,నేరోడివలస,కొత్తబు,దేవారపల్లి గ్రామాల్లో పింఛను పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.గబ్బంగి వెటనరి అసిస్టెంట్ బాలన్న క్లస్టర్ లో మొత్తం 55 పింఛన్లు,అయితే రెండు సికిల్ సెల్ ఎలిమియా కలిగిన రేగం వెంకట ప్రసాద్,(21) దీక్షిత (8)లకు ప్రభుత్వ భరోసా ఒకొక్కరికి రూ"10,000/-అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జ్ లు తామర మూర్తిబాబు, కొంతెలి వెంకట ప్రసాద్,బూత్ కమిటీ బద్నైని రాధాకృష్ణ,చిట్టిబాబు, సచివాలయ సిబ్బంది కృష్ణకుమారి,శిరోమని,రోజరమని పాల్గొన్నారు.

# పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి : ప్రజలకుచేరువ

నూతన%శీ%గా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు మంజూరు అయ్యే విధంగా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ తెలిపారు.శనివారం కనిగిరి పట్టణంలోని దేవాంగ నగర్ లో ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేయు కార్యక్రమంలో పాల్గొని సకాలంలో పెన్షన్లు అందిస్తున్నారా లేదాఅని పెన్షన్ దారులను అడిగి తెలుసుకున్నారు.అర్హత కలిగి ఇప్పటివరకు పెంక్షన్స్ తీసుకోలేక పోవడం చాలా బాధాకరముగా ఉన్నదని, పెన్షన్ ద్వారా జీవనధారమని వృద్ధులు, వికలాంగులు, వితంతువులు,



నూతన పెన్షన్ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.అనంతరం సచివాలయ ఉద్యోగులతో కలిసి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నూతనంగా పొందుటకు అర్హత కలిగి ఉన్న ఇప్పటివరకు మంజూరు చేయకపోవడం బాధాకరమని పెన్షన్ ద్వారానే మా జీవనధారమనీ లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులైన ప్రతి ఒక్కరికి నూతన పెంక్షన్స్ మంజూరు చేయాలన్నారు.పెన్షన్లు కు అర్హత ఉన్నా లబ్ధిదారులకు అందకపోతే క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులైన ప్రతి ఒక్కరికి పెన్షన్లు పంపిణీ చేయి బాధ్యత అధికారులకు కలదన్నారు.పెన్షన్ దారులు వద్ద పెన్షన్లు అవకతవకలు జరిగినట్లయితే ప్రభుత్వపరమైన కఠిన చర్యలు తీసుకోబడునని సచివాలయం ఉద్యోగులకు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు.



చీమకుర్తి ప్రజలకి చేరువ ప్రతినిధి

చీమకుర్తి పట్టణంలోని విధ్యానికేతేన్ హై స్కూల్ ప్రాంగణం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా అమరజీవి పొట్టి రాములు చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళు లు అర్పించిన పాఠశాల ప్రిన్సిపాల్ పి రవీంద్రబాబు మాట్లాడుతూ ఆంధ్ర ప్రజల ఆత్మగౌరవం కోసం పొట్టి శ్రీరాములు చేసిన పోరాటం తెలుగు వారందరికీ స్ఫూర్తిదాయకం అని వివరించారు.ఈ కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వ్యాయామ ఉపాధ్యాయులు. విద్యార్థిని విద్యార్థులు అందరూ పాల్గొన్నారు.

# అమర జీవికి నివాళులర్పించిన కందుకూరు ప్రపంచ ఆర్యవైశ్య సభ్యులు

కందుకూరు.: ప్రజలకి చేరువ

ఆంధ్రరాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా కందుకూరు ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు కి ఘన నివాళులు అర్పించారు. కందుకూరు పట్టణంలోని పెద్ద బజారు నందు గల శ్రీపొట్టి శ్రీరాములు కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా ఆర్యవైశ్య సంఘం అడిషనల్ జనరల్ సెక్రెటరీ మోదదుగు వెంకటేశ్వర్లు,ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తూరి



వెంకట సుధాకర్ రావు, డబ్ల్యు ఏ ఎం ప్రకాశం జిల్లా కోశాధికారి డాక్టర్ రవ్వా శ్రీనివాసులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు నిస్వార్థ ప్రాణ త్యాగం వలన ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, తెలుగు వారు ఉన్నంతకాలం తెలుగు వారి మదిలో అమరజీవి పొట్టి శ్రీరాములు శాశ్వతంగా నిలిచిపోతారని అన్నారు. అమరజీవి త్యాగం వల్లనే భాషా ప్రయుక్త రాష్ట్రాలు ఏర్పడ్డాయని ఆయన త్యాగాన్ని తెలుగుజాతి ఎప్పుడూ మరువకూడదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయ ప్రెసిడెంట్ కోట వెంకట నరసింహం,ఇన్నమూరి నరసింహం,ముమ్మడిశెట్టి శ్రీనివాసులు (బీజాపూర్ శ్రీను),యిస్కాల మధుసూదనరావు, కనమర్లపూడి అవినాష్,అప్పల క్రృష్ణ తదితర ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.